నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు

నవతెలంగాణ-సారంగాపూర్

అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై చంద్రమోహన్ అన్నారు మంగళవారం మండలంలోని జాం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న రసూల్ పోశెట్టిపై కేసు నమోదు చేసి అతని వద్దనున్న 9లీటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడిలో ఎఎస్సై వసంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-కెరమెరి

నిలిచిపోయిన మిషన్ భగీరథ నీళ్లు అనే శీర్షికన మంగళవారం ప్రచురితమైన నవతెలంగాణ కథనానికి మంగళవారం అధికారులు స్పందించారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సక్రమంగా పనిచేయని చేతిపంపులను గుర్తించి గ్రామ పంచాయతీ సిబ్బందితో వాటికి మరమ్మత్తులు చేయించారు. అదేవిధంగా కెస్లాగూడలో చెడిపోయిన బోరుకు మరమ్మతులు చేశారు. కెస్లాగూడ జీపీ ప్రత్యేకాధికారి ఆడే ప్రకాష్ గ్రామస్తులతో మాట్లాడారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నవతెలంగాణ కథనానికి అధికారులు స్పందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



మహనీయుల బాటలో నడవడమే వారికి నిజమైన నివాళి

● ఏటీడీఓ నిహారిక ● ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహనీయుల బాటలో నడవడమే ఆ మహనీయులకు మనమిచ్చే నిజమైన నివాళి అని సహాయ ట్రైబల్ అభివృద్ధి అధికారి(ఏటీడీఓ) నిహారిక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గిరిజన డిగ్రీ కళాశాల (బోథ్)లో టీఏవీఎస్, టీఏజీఎస్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏప్రిల్ నెల మాసాన్ని మహనీయుల మాసంగా జరుపుకుందాం.. మహనీయులను స్మరించుకుందాం అనే కార్యక్రమం చేపట్టారు. టీఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్ అధ్యక్షతన రాంజీ గోండ్ 164 వర్ధంతి, మహాత్మా జ్యోతి బాపూలే 197వ జయంతి, అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ముందుగా మహనీయుల చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్యఅతిథి ఏటీడీఓ నిహారిక మాట్లాడుతూ రాంజీ గోండ్, మహాత్మా జ్యోతి బాపూలే, అంబేద్కర్ వంటి మహనీయుల బాటలో నేటితరం యువత నడవడమే వారికి మనమిచ్చే ఘన నివాళాలని, వారి స్ఫూర్తితో చదువులో మరింత రానించాలని కోరారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకట్ మాట్లాడుతూ మహనీయుల చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. సిపాయిల తిరుగుబాటు కంటే ముందే రాంజీ గోండ్ పోరాటం ఆంగ్లయులకు వ్యతిరేకంగా సాగిందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాంజీ గోండ్ పోరాటాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ, దాని సక్రమంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, రాజ్యాంగ పరిరక్షణ పోరాటంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జ్యోతి బాపూలే, అంబేద్కర్ జీవితాలను నేటి యువత చదివి వెనుకబడ్డ ప్రజల గొంతుకగా ఉండాలని కోరారు. మహనీయుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానం, అందరికి కామన్ స్కూల్ విధానం, ఆశాస్త్రీయ భావాలను చొప్పించే విధంగా జరుగుతున్న ప్రయత్నలను తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మిప్రసన్న, టీఏవీఎస్ నాయకులు ఆత్రం కిష్టన్న, మేస్రం మహేష్, ఆడ అర్జున్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జితేందర్, ప్రవీణ్, టీఏజీఎస్ నాయకులు స్వామి, నారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ వేడుకలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వైభవంగా జరిగాయి. క్రోధి నామ సంవత్సర ఉగాది పండగను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పురాతన ఆలయాలు ఒకటైన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి, ప్రముఖ వ్యాపారవేత్త ప్రకాష్‌రెడ్డితో పాటు పలువురు వ్యాపారస్తులు, వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడితో పాటు గుడాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా ఉగాది పండుగతో పాటు రంజాన్ పండగను పురస్కరించుకొని పేద మహిళలకు సమితి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు ప్రమోద్‌కుమార్ ఖత్రి మాట్లాడుతూ క్రోధి నామ నూతన సంవత్సరంలో పంటలు బాగా పండి అందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఉట్నూర్ : ఉట్నూర్‌లో సాయిబాబా ఆలయంలో బీఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ దంపతులు ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. నూతన ఏడాది ఆరంభానికి గుర్తు ఉగాది పచ్చడి అని తెలిపారు. షడ్రుచుల పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంతోష్ దుబే, భక్తులు పాల్గొన్నారు.

బోథ్ : రైతుల పంటలు, పశుసంపదతో ఆనందంగా ఉండాలని సొనాల రైతులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రైతులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఏండ్లుగా గ్రామంలో ఉగాది సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తయారు చేసి ప్రతి ఒక్కరికీ పంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఉట్నూర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ


సొనాలలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న రైతులు, గ్రామస్తులు

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

● ఎస్పీ గౌస్ ఆలం ● పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా వ్యాప్తంగా అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ గౌస్ ఆలం తెలియజేశారు. సోమవారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ముస్లిం పోలీస్ అధికారులకు, సిబ్బందికి రంజాన్ ఇఫ్తార్ దావత్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ గౌష్ ఆలం హాజరయ్యారు. అనంతరం సిబ్బందితో కలిసి ఉపవాస దీక్షను ఖర్జూరాలు తిని విరమించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంతంగా పండుగలు నిర్వహించినప్పుడు జిల్లా అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. జిల్లాలో హిందూ, ముస్లింలు సోదరులుగా ఉండి పండుగలు నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తుందని, దాన్ని నిరంతరం కాపాడుతూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్ జీవన్‌రెడ్డి, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ స్వప్నిల్ పవర్, సిఐలు సత్యనారాయణ, అశోక్, శ్రీనివాస్, ఫణిధర్, ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నవీన్‌కుమార్, మురళి, చంద్రశేఖర్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-కెరమెరి

త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆసిఫాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ఇన్చార్జి అబ్దుల్ రజాక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దండుగుల ఎల్లప్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. తనపై నమ్మకంతో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మైనార్టీ సెల్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి, పార్టీ పెద్దలకు రుణపడి ఉంటామన్నారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలను కలుపుకుపోయి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆ పార్టీ లీడర్లు లాభపడ్డారే తప్ప ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. అధికారం కోల్పోయాక అనేక మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పార్టీలు మారే నాయకులను ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పాటుపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోరాదని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సదర్ యూసుబ్, దండుగుల ఎల్లప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాథోడ్ బాబు నాయక్, సుదర్శన్ రాథోడ్, కోట్రంగే తిరుపతి, గ్రామ పటేల్ వాడై సోనెరావు, వాడై శ్రీకాంత్, చౌహన్ రోహిదాస్, తులసీదాస్ పాల్గొన్నారు.

వ్యాపార సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ సీసీసీ వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్ వద్ద మంగళవారం చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ సిరివెళ్ల వేణు ప్రారంభించారు. అలాగే క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించారు. నస్పూర్ వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు వంగళ సుధాకర్, ఉపాధ్యక్షుడు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొమ్మిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలకు బూరెలు, పచ్చడి పంపిణీ చేస్తున్నామన్నారు. ఉగాది వేడుకలు నిర్వహించడమే కాకుండా ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం సీసీసీ కార్నర్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేర సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ ధర్ని మధుకర్, వర్తక సంఘం కార్యదర్శి సిరిపురం ధర్మన్న, సలహాదారులు పుప్పుడి బాపురెడ్డి, కొండి శంకరయ్య, పిడుగు రామస్వామి, ఆడేటి మోహన్, గజ్జెల్లి రాజలింగు, ప్రశాంత్ పాల్గొన్నారు.

బద్దిపొచ్చమ్మ ఆలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ



ఆదిలాబాద్‌టౌన్ : వేములవాడ బద్ది పోచమ్మగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కోలిపుర బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి ప్రచారాన్ని కాంక్షిస్తూ ఆలయ కమిటీ ఆలయ ప్రాంగణంలో పలు రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగానే తెలుగు నూతన సంవత్సరం శ్రీ క్రోధినామ సంవత్సరాన్ని పురస్కరించుకుని బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి కార్యసాధకులు గాజరి చంద్రశేఖర్ పట్టణ ప్రజలు కాలనీ వాసులతో కలిసి మొదటిసారి తెలుగు క్యాలెండర్ ముద్రించారు. మంగళవారం ఆలయ ఆవరణలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామీజీ పాల్గొని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ గ్రామదేవతారాధన కులమతాలకతీతంగా ప్రాంతాల కతీతంగా జరగాలని తెలియజేశారు. హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఆలయాల నియమ నిష్టలను పాటించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు శర్మజీ, దత్తాత్రేయ, ప్రజ్ఞాభారతి, సభ్యులు నాగరాజ్, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

రైతన్నను సన్మానించడం సంతోషంగా ఉంది

● ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నవతెలంగాణ-తాంసి

ఉగాది పర్వదినాన దేశానికి అన్నం పెట్టే రైతన్నను తన చేతుల మీదుగా సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం జామిడి గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఉత్తమ రైతు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మొదట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు రైతులు, గ్రామస్తులు డప్పులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో పాటు వ్యవసాయ శాఖ ఏఈఓ శివప్రసాద్‌ను, భీంపూర్ డీసీసీబీ మేనేజర్ ప్రవీణ్‌రెడిని గ్రామస్తులు సన్మానించారు. అనంతరం గ్రామానికి చెందిన ఉత్తమ రైతులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. రైతులకు అవసరమైన గోదాంను ఏర్పాటు చేయాలని, ఎకరాకు 15 క్వింటాళ్ల వరకు జొన్నలు కొనుగోలు చేయాలని, చెరువుకు మరమ్మత్తులు చేయించాలని, పొచ్చెర వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న సుఖంగా ఉంటేనే దేశం, రాష్ట్రం అన్ని విధాల సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. గోదాం నిర్మాణానికి స్థలం ఉన్నట్లయితే తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని, కప్పర్ల నుండి పొచ్చెర వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం జొన్నలు కొనుగోలు చేస్తే 15 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామస్తులతో కలిసి పచ్చడి తయారు. పాడి పంటలు సమృద్ధిగా పండి అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం పొన్నారి గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేశవరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ వినోద్‌రెడ్డి, మల్లారెడ్డి, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కృష్ణ, రమణ, రఘు, కేదారీశ్వర్‌రెడ్డి, తిరుమలగౌడ్, ఎంపీటీసీ అశోక్, మహేందర్, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

అలరించిన కుస్తీ పోటీలు



నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రంలో ఉగాది పండగను పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన కుస్తీ పోటీలు అలరించాయి. ప్రతి ఏడాది మాదిరగా విఠలేశ్వర్ ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పోటీల్లో పాల్గొనేందుకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు చుట్టు పక్కల తానూర్, ముధోల్, కుంటల, భైంసాతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్, బోకర్ గ్రామాల్లో ఉన్న మల్లయోధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా భాజాభజంత్రీలతో విఠలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కుస్తీ పోటీలను ప్రారంభించారు. పోటీలకు తిలకించడానికి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి కేరింతలు కొట్టారు. గెలుపొందిన మల్లయోధులకు మొదటి బహుమతి హర్యానాకు చెందిన అనిల్‌కు రూ.5వేలు, రెండో బహుమతి పర్భనికి చెందిన రాంప్రసాద్‌కు రూ.3వేలు అందజేశారు. పోటీల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పెంటాజీ, సూది రాజన్న, సాయినాథ్, నగలింగం, ఎన్నిల అనిల్, కనకయ్య పాల్గొన్నారు.



శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

శ్రీ రామనవమి సందర్భంగా ఈనెల 17న సాయంత్రం 5గంటలకు ఆదిలాబాద్‌లో భారీ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు శ్రీ రామనవమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్లబండి మహేందర్ తెలిపారు. మంగళవారం శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి మహారాజ్ ఆధ్వర్యంలో శోభాయాత్రకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. జిల్లాలోని హిందూ బంధువులు భారీ శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంద్రత్ మహేందర్, మద్నే సురేందర్, అభి యాదవ్, కాళ్ల సాయికృష్ణ, పాయల్ శరత్, యతేంద్రనాథ్ యాదవ్, మనోజ్ పవర్, ఆత్రం సాయి, నిఖిల్ గోపి, కిరణ్, మల్లికార్జున్, అజయ్ స్వప్నిల్, కార్తీక్ అక్షయ్, అర్జున్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటిలతో పాటు 420 హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని కొలాం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొడప సోనెరావు అన్నారు. మంగళవారం మండలలోని అంకోలిలోని కోలాంగూడలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అందులో 420 హామీలను అమలుచేయటంలో విఫలమైందని ఆరోపించారు. మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇంకా కొత్త పథకాలు సృష్టించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టేకం రాజు, గేడం రాము, చిన్నబాపు, రాజు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పంచమి వేడుకలు

నవతెలంగాణ-బేల



మండలంలోని కాప్సీ గ్రామంలోని శ్రీ సంత్ సద్గురు నానాజీ మహారాజ్ జాగృత దేవస్థానంలో ఉగాధి(గుడి పాడవా) రోజుతో పంచమి వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఉగాధి నుంచి 14 ఉదయం పంచమి వరకు గ్రామంలో నానాజీ మహారాజ్ పల్లకి ఊరేగింపు కార్యక్రమంతో ముగుస్తుంది. గ్రామంలో 130 సంవత్సరాల క్రితం నానాజీ మహారాజ్ స్వహస్తాలతో గ్రామంలోని శంకర్ పాటిల్ భేదొడ్కర్ ఇంటి వద్ద ప్రారంభమైన గుడి పాడవా కార్యక్రమం నేటికి గ్రామస్తులందరి సహకారంతో నిర్విరామంగా కొనసాగుతుంది. ఆలయంలో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్తులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలు, మహారాష్ట్ర నుండి వచ్చిన భక్తులు ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు.

కాంగ్రెస్ గూటికి మరో బీఆర్ఎస్ కౌన్సిలర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మరో బీఆర్ఎస్ కౌన్సిలర్ కాంగ్రెస్‌లో చేరారు. పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమంలో 13వ వార్డు సుభాష్‌నగర్‌కు చెందిన దర్శనాల లక్ష్మణ్ హస్తం గూటికి రాగా కండువా కప్పి ఆయనను ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి సాదారంగా ఆహ్వానించారు. కాగా లక్ష్మణ్ గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండే కౌన్సలర్‌గా ఎన్నికయ్యారు. మళ్ళీ బీఆర్ఎస్‌లోకి చేరారు. తాజాగా మళ్ళీ తన సొంతగూటికి చేరుకున్నారు. ఆయనతో పాటు పలువురు కాలనీవాసులు పోరెడ్డి తిరుపతి, గంగాధర్, గోక శివ రెడ్డి, నంద కుమార్, సద్దాం, చిన్నయ్య, అజీజ్, అమర్ సైతం చేరగా వారికి కండువాలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా కంది మాట్లాడుతూ ఆదిలాబాద్ సమగ్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ముఖ్యంగా పట్టణంలోని ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో మాట్లాడి అధిక నిధులు తీసుకురావడానికి పాటుపడతానని తెలిపారు. వార్డుల్లో మిగిలిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేద్దామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించే దిశగా పక్కా వ్యూహాలతో ముందుకుసాగాలన్నారు. పరిశ్రమల స్థాపన జరిగితే ఇక్కడి ప్రాంత యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. సీసీఐ సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, ఆయన కూడా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. తమ కౌన్సిలర్లతో అవిశ్వాస తీర్మానం పెట్టించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ దిగంబర్ రావు పాటిల్, పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు శాంతన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి రవి, డి.శ్రీలేఖ ఆదివాసీ, పార్టీ సీనియర్ నాయకులు భరత్ వాగ్మారే, బాయిన్ వార్ గంగా రెడ్డి, బండి దేవిదాస్ చారి ఉన్నారు.

గిరిజన మోర్చా అసెంబ్లీ ఇన్‌చార్జిగా గులాబ్ నాయక్



నవతెలంగాణ-కుభీర్

ముధోల్ నియోజకవర్గ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా కుభీర్ మండలంలోని రంజిని గ్రామానికి చెందిన గులాబ్ నాయక్‌ను మంగళవారం నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. గులాబ్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు, ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను పూర్తిస్థాయిలో నెరవేరుస్తూ ముధోల్ అసెంబ్లీలో గిరిజనుల అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో గిరిజనుల నుంచి అధిక ఓట్లు సాధించి ఆదిలాబాద్ పార్లమెంటు స్థానాన్ని నరేంద్ర మోడీ బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, నగేష్, సాయి, కనకయ్య, నర్సాప్ప ఉన్నారు.

హన్మాన్ యాత్ర పోస్టర్లు విడుదల



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఈ నెల 23వ తేదీన చేపట్టే శ్రీ వీర హన్మాన్ విజయ యాత్ర-2024 పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఈ యాత్ర చేపట్టనున్నారు. ఇందులో భాగంగా చేపట్టే విజయ యాత్ర పోస్టర్లను స్థానిక హన్మాన్ ఆలయంలో ఆవిష్కరించారు. ఎండలు మండుతున్నందున ఈ ఏడాది యాత్రను సాయంత్రం నాలుగు గంటలకు కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజేందర్, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్, బీజేపీ నాయకులు కొంగ సత్యనారాయణ, వీరభద్రచారి, దెబ్బటి శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ నాయకులు రంగస్వామి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు లెక్కల మురళీకృష్ణ, ఎక్స్ ఆర్మీ అసోషియేషన్ అధ్యక్షులు శివకుమార్ పాల్గొన్నారు.

బీజేపీ మండల కన్వీనర్‌గా రవిందర్

నవతెలంగాణ-బోథ్



బీజేపీ మండల కన్వీనర్‌గా సోనాల గ్రామానికి చెందిన బొరె రవిందర్ నియమకమాయ్యరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవీ ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కోసం పని చేసే వారిని పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

- బీఆర్ఎస్ కార్యాలయం, 'కంది' క్యాంప్ ఆఫీస్ ఉగాది వేడుకలు
- గిరి గ్రామాల్లో సంప్రదాయ పూజలు



ఆదిలాబాద్‌టౌన్ : కంది శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రోధి నమ సంవత్సర ఉగాధి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాధి వేడుకలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు జోగు రామన్న పాల్గొన్నారు. వేద పండితులతో శాస్త్రవేత్తంగా ఉగాధి పంచాంగ శ్రావణ పూజను ప్రారంభించి కార్యకర్తలకు ఉగాధి పచ్చడిని అందజేశారు. అలాగే సనాతన హిందూ ధర్మంలో హిందూ సంస్కృతులు, హిందుత్వ పండగలను మరిన్ని తరాలకు అందించేలా ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, రోకండ్ల రమేష్, మెట్టు ప్రహ్లాద్, ఇజ్జగిరి నారాయణ, మమత, రాజన్న, కుమ్ర రాజు, సోనేరావు, ఆశన్న, ఆసిఫ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కంది కార్యాలయంలో..

ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవనలో మంగళవారం భక్తి శ్రద్ధల మధ్య తెలుగు సంవత్సరాది ఉగాధి వేడుకలు జరిగాయి. ముందుగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాధి పంచాంగానికి ప్రత్యేక పూజలు చేసినంతరం వేద పండితులు ప్రవీణ్ శర్మ పంచాంగ పఠనం చేశారు. నూతన పంచాంగంలోని ఆయా రాశల ఫలాలను, ఆదాయ వ్యయాలను, రాజపూజ్యం అవమానాలను కందితో పాటు కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శ్రద్ధగా ఆలకించారు. తెలుగు పంచాంగ శ్రవణంలో భాగంగా పంచ అంగాలైన తిథి, నక్షత్రం, వారం, యోగం, కరణం వంటి వాటి ఆధారంగా భవిష్యత్తులో జరగబోయే విషయాల గురించి ఆసక్తికరమైన విసయాలను తెలిపారు. కొత్త ఏడాదిలో ఎంతమేరకు వర్షం కురుస్తుంది.. పాడిపంటలు వాతావరణ పరిస్థితులు, రైతులకు ఏరువాక లాంటి వివరాలను చక్కగా వివరించారు. అలాగే 12 రాశుల వార్షిక ఫలితాలను ఆదాయ వ్యయాల గురించి తెలియ చేశారు. కార్యక్రమంలో జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ముడుపు దామోదర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ డి.శ్రీ లేఖ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ దిగంబర్ రావు పటేల్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సెడ్మాకి ఆనంద్ రావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు శాంతన్ రావు, ఎన్ఎస్ యూఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి రవి, భరత్ వాగ్మారే, బాయిన్‌వార్ గంగారెడ్డి ఉన్నారు.

మహాగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

తెలుగువారి నూతన సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రిమ్స్ పక్కన గల మహా గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. హారతులిచ్చి ఆ గణనాథుడిని వేడుకున్నారు. పండుగ వేళ భక్తులు, పట్టణవాసులు ఆలయానికి తరలివచ్చి ఆ విఘ్నేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నూతన సంవత్సరంలో విఘ్నాలు తొలగిపోయి అన్నీ శుభాలు కలగాలని వేడుకున్నారు. తీర్థప్రసాదాలతో పాటు ఉగాది పచ్చడిని స్వీకరించి ప్రదక్షిణలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.

ఆలయంలో పంచాంగ శ్రవణం

క్రోధి నామ సంవత్సరం ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా పట్టణంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమాలు వైభవంగా సాగాయి. స్థానిక కైలాస్‌నగర్‌లోని హన్మాన్ ఆలయంలో పంచాగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రముఖ సిద్ధాంతి శ్రీ చికిలి వెంకటేశ్వర స్వామిజీ పంచాంగ శ్రవణం చేశారు. క్రోధి నామ సంవత్సరంలో కొత్త పంచాంగంలోని రాశుల ఫలాలను, ఆదాయ వ్యయాలను, రాజపూజ్యం అవమానాలను వివరించగా భక్తులు, పట్టణవాసులు శ్రద్ధగా ఆలకించారు. తెలుగు పంచాంగ శ్రవణంలో భాగంగా పంచ అంగాలైన తిథి, నక్షత్రం, వారం, యోగం, కరణం వంటి వాటి ఆధారంగా భవిష్యత్తులో జరగబోయే పరిణామాలపై ఆయన సవిరంగా వివరించారు.

నార్నూర్ : గిరిజన ఆదివాసీ గ్రామాల్లో ఉగాధి పర్వదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సర దినోత్సవ శుభ సందర్భంగా పొలంలో రైతులు ఖరీఫ్ పనులకు శ్రీకారం చుట్టారు. పూజలు చేసి ఎడ్లకు పిండి వంటల నైవేద్యం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి పొలంలో భోజనం చేశారు. శ్రావణ పంచాంగం విన్నారు. మాన్యాపూర్ గ్రామంలో ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం రకరకాల నవ ధాన్యాల వంటకాలు చేసి ఎడ్లకు నైవేద్యం పెట్టారు. మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాధి పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పటేల్ రూపదేవ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తొడసం నాగోరావ్, గోపాల్, తెలంగ్ రావ్, ఆలయ కమిటీ సభ్యులు రాథోడ్ దత్తారాం, జాదవ్ బాలాజీ, చౌహాన్ బిక్కు ఉన్నారు.

బోథ్ : మండల కేంద్రంలో పాటు సోనాల, సాకేర, ధన్నూర్(బి) మార్లపల్లీ, కౌట(కె), పోచ్చర, చింతలబోరీతో పాటు ఆయా గ్రామాలలో రైతులు శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాధి పండుగను ఘనంగా నిర్వహించారు. రైతులు ఉదయం లేచి తల స్నానాలు చేసి పొలాలకు వెళ్లి అరకతో భూమి పూజను నిర్వహించారు.

తాంసి : ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకొని తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన రైతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. వేకు జామున లేచి గొడ్డలి కొడవలి వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి పెరుగన్నం సద్ది కట్టుకొని చేనుకు వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. వెంట తీసుకువెళ్లిన పెరుగు అన్నం తిన్నారు.



నార్నూర్



ఆదిలాబాద్

రాంజీ గోండ్ సేవలు మరువలేనివి



ఆదిలాబాద్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గిరిజనుల హక్కుల సాధనకోసం పోరాడిన రాంజీ గోండ్ సేవలు మరువలేనివని మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. మంగళవారం రాంజీ గోండ్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని బస్ స్టాండ్ ఎదుట గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు ఆదివాసీ సంఘాల నాయకులు రాం జీ గోండ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజనుల హక్కుల సాధనకోసం పోరాడి ప్రాణాలు అర్పించిన రాంజీ గోండ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాంజీ గోండ్ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సిడం రాంకిషన్, రోకండ్ల రమేష్, కుమ్ర రాజు, మెట్టు ప్రహ్లాద్, విజ్జగిరి నారాయణ, రాజన్న, ఆశన్న పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో..

స్వతంత్ర పోరాట యోధులు రాంజీగోండు వర్ధంతిని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని కుమురం భీం భవనంలో సీపీఐ(ఎంఎల్) ప్రజపంథా ఆధ్వర్యంలో 164 రంజీ గొండ్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సిడాం సాయికుమార్, ప్రజపంథా నాయకులు కొడప సురేష్, సిడం విజయ్ సంతోష్ రాజు ఉన్నారు.

తెలంగాణ స్టూడెంట్ ఫోరం ఆధ్వర్యంలో..

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ స్టూడెంట్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో రాంజీ గోండ్ 164 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాంజీ గొండ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్ ఫోరమ్ అధ్యక్షులు బి రాహుల్, ఉపాధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి ఇఫ్తేకర్ ఉద్దీన్, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, ఆర్టిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్, జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్, రాకేష్ పాల్గొన్నారు.

నార్నూర్ : మర్సుకొల రాంజీ గోండ్ సేవలు చిరస్మరణీయమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల నాయకులు పుసం ఇస్రు, గ్రామ పటేల్ జాలింషావ్ అన్నారు. మంగళవారం మండలంలోని మరప్పగూడ గ్రామ పంచాయతీలో మర్సుకొల రాంజీ గోండ్ వర్ధంతిని పురస్కరించుకోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సమాజం కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మర్సుకొల రాము, కారోబారీ తోడసం సంతోష్, సిడాం జంగు, కుమ్ర తెలంగ్ రావ్, మర్సుకొల జైవంత్ రావ్ పాల్గొన్నారు.

ఉట్నూర్ : స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీ హక్కులకై పోరాడిన రాంజీ గోండు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని లక్కారాం గ్రామంలో మర్సుకోల రాంజీ గోండు 164వ వర్ధంతి సభలో పాల్గొన్నారు. ముందుగా రాంజీ చౌక్‌ను ప్రారంభించి, రాంజీ గోండు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాంజీ గోండు దేశం కోసం, ఈ ప్రాంత ప్రజల కోసం చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ రాంజీ గోండు స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, నీటి సమస్యను పరిష్కారించే విధంగా చర్యలు చెపడతామన్నారు. ఎన్నికల అనంతరం అర్హులైన పీవీటీజీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. త్వరలో రాంజీ గోండు విగ్రహన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, అడిషనల్ డిఎంఎచ్‌ఓ మనోహర్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు భుజంగరావ్, రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విషంరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : మావల మండలంలోని కుమురం భీం కాలనీలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో రాంజీగోండ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షులు గోడం గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, గోడం రేణుక మహిళా సంఘం జల్లా అధ్యక్షురాలు, సోయం లలిత, మహిళా సంఘం ఆత్రంగణపతి పాల్గొన్నారు.



ఉట్నూర్



ఆదిలాబాద్ రూరల్

సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

సబ్బండ వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉగాధి పర్వదినంగా మండల కేంద్రంలో నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతో కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు పేదవాడినైనా తనకు ఎమ్మెల్యే చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంత అభివద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఉగాధి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండి, పాడి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని కొత్తపెల్లి-హెచ్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు మంగళవారం టీఏ చౌహాన్ వికాస్, ఆశా కార్యకర్తలతో కలిసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండా కాలం నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం కూలీలకు ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పనుల్లో జాగ్రతలు పాటించాలని కూలీలకు సూచించారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

విజయలక్ష్మి ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఐబీ చౌక్‌లో విజయలక్ష్మి ఆస్పత్రిని మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, కాటం రమేష్, కేశవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలం అంకాపూర్, పిప్పల్‌ధరి, లోకారి, వాన్వట్, అంకోలి, కొల్లంగూడ, కొత్తూరు, గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్తి ఆత్రం సుగుణ తరపున పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. మంగళవారం గ్రామాల్లో తిరగుతూ అధికారంలోకి వస్వే చేపట్టే అభివృద్ధి గురించి వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సలాం జంగు పటేల్, రమేష్, సంతోష్, నగేష్, టింగని అరవింద్, సెడ్మకి సీతారాం, మర్సుకోల భారత్,కోశారావ్, సురేష్, గోవింద్ పాల్గొన్నారు.

కోపాన్ని జయించి సామరస్యాన్ని పెంపొందించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

శ్రీ క్రోధి నామ సంవత్సరం కోపాన్ని జయించి శాంతి సామరస్యాలు పెంపొదించాలని అటువంటి మనుషులు కావాలని ఆ సమాజం రావాలని ప్రముఖ కవి డాక్టర్ ఉదారి నారాయణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో నిర్వహించిన కవి సమ్మేళనానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి ఉదారి నారాయణ మాట్లాడుతూ పండుగలు ప్రవచనాలు గ్రంథాలు మనిషికి శాంతి సౌభాగ్యాలు కలిగిస్తాయని అన్నారు. కోపం, ద్వేషం, స్వార్థం లేని సమాజం కోసం కవులు ప్రయత్నిస్తారని తెలిపారు. తెలుగువారి ఉగాది పండుగంటే రైతుల పండుగ కవుల పండుగని అంటరాని తెలిపారు. కవులు కుల మతాలు యుద్ధాలు లేని సమాజాన్ని కలిగి ఉంటారన్నారు. ఈ సమావేశంలో పెన్షనర్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేశ్వర్, సామాజిక కార్యకర్త సామల వీరన్న, కవులు, రచయితలు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని పోతపెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల గుంట్లపేట బస్టాండ్ ఎదురుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభిమాని కామెరి మొండి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎమ్మెల్సీ దండె విఠల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటుచేసిన మొండిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగునూరి శ్రీనివాస్, తిరుపతి, మల్లేష్ పాల్గొన్నారు.

సొంత నిధులతో దేవాలయానికి స్లాబ్

నవతెలంగాణ-రెబ్బెన



మండల గ్రామ పంచాయతీలోని సింగిల్‌గూడ గ్రామం తాళ్ల రెబ్బెనలో మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి తన సొంత నిధులతో హనుమాన్ దేవాలయానికి ఓపెన్ స్లాబ్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతను అందరు అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరు దేవుని ఆధ్యాత్మిక చింత ఉంటేనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. హనుమాన్ దేవాలయానికి తమ సొంత నిధులతో స్లాబ్ వేయడం ఎంతో అదృష్టమన్నారు. గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఘనంగా రాంజీ గోండ్ వర్ధంతి వేడుకలు



ఆసిఫాబాద్‌లో రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఆదివాసులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన తొలి గోండు వీరుడు మర్సుకోల రాంజీ గౌడ్ 167వ వర్ధంతి వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జనకాపూర్ రాంజీ గోండ్ చౌరస్తాలో రాజ్ గోండ్ సేవ సమితి గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో డోలు వాయిద్యాల మధ్య నిర్వహించారు. ముందుగా రాంజీగోండ్ చిత్ర పటానికి సాంప్రదాయ రీతిలో పూజలు చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంజీ గోండు వారసుడు మర్సుకోల తిరుపతి మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు రాంజీ గోండు అని కొనియాడారు. అతని బాటలో నడవాలనీ రాంజీ గోండ్ చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యమంలో రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేందూర్ సుధాకర్, జిల్లా అధ్యక్షులు పర్చకి కేశవరావు, గోడ్వాన పంచాయతీ రాయిసెంటర్ జిల్లా అద్యక్షులు కుర్సెంగ మోతిరాం, మడావి నర్సింగ్ రావు, ఆదివాసీ నాయకులు కనక జాలింషా, తేకం గంగారాం, పర్చకి బాదిరావు, ఉయిక రాము, తుంరం సందీప్, సిడాం తిరుపతి, కుడ్మెత మారుతి పాల్గొన్నారు.

బెజ్జూరు : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం రాంజీగోండ్ 167వ వర్ధంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పంద్రం పుష్పలత, నాయకులు సోయం చిన్నయ్య, ఖాజాషేమ్మి ఉద్దీన్, మహిళా నాయకురాలు సిడెం జ్యోతి, చిప్పకుర్తి దేవాజీ, సామల రాజన్న తెలి రాజేష్, అడ్డూరి రాజేష్, చిప్పకుర్తి జీవన్, ఆనంద్‌రావు, విలాస్, అశోక్, మెరుగు రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.



బెజ్జూర్‌లో రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

గ్రామాల్లో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, కొత్త, పాత తేడా లేకుండా నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలే పార్టీకి బలమని తెలిపారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును పార్టీ కార్యకర్తలందరు కలిసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల వివిధ పార్టీలకు చెందిన నాయకులకు గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నగునూరి శ్రీనివాస్, భిట్టు శ్రీనివాస్, విష్ణు, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అయోధ్యకు వెళ్తున్న యువకునికి స్వాగతం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మంచిర్యాల జిల్లా నెన్నెల మండలానికి చెందిన రవికుమార్ బెల్లంపల్లి నుండి పాదయాత్రగా అయోధ్యకు బయలుదేరాడు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పాదయాత్రగా అయోధ్యకు బయలుదేరడం సంతోషంగా ఉందన్నారు. రవికుమార్ యాత్ర విజయవంతం కావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఇరుకుల్ల ఆంజనేయులు, గుండేటి కోటేశ్వరరావు, కొడిప్యాక వేణుగోపాల్, భోగ మధుకర్, నాగుల శ్రీనివాస్, సంతోష్, నల్లగొండ రమేష్, వెంకన్న, హరిప్రియ, వాణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని కొండపెల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య ఇటీవల ఏనుగు దాడిలో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ దండె విఠల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఆయనతో పాటు కొండపెల్లి మాజీ సర్పంచ్ సుధాకర్, ప్రకాష్, నగునూరి శ్రీనివాస్, భిట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

- రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి
- ఎస్పీ సురేష్ కుమార్
- బెజ్జూర్, చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ల తనిఖీ



బెజ్జూర్ పోలీసు స్టేషన్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-బెజ్జూరు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని అమలు చేయాలని ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన రిజిష్టర్లను, రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సిబ్బంది పోలీస్‌స్టేషన్‌లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మమేకమై ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రతిఫలం దక్కుతుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళి రాజకీయ పార్టీలు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా పక్కా అమలు చేయాలని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, సీఐ సాదిక్‌పాషా, ఎస్ఐ విక్రమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సురేష్ కుమార్ తనికీ చేశారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించిన ఫైళ్లు, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఎస్పీతో పాటు డీఎస్పీ కరుణాకర్, సీఐ సాదిక్ పాషా, ఎస్ఐ నరేష్, సిబ్బంది ఉన్నారు.



చింతలమానేపల్లిలో పోలీసులకు సూచనలు చేస్తున్న ఎస్పీ సురేష్ కుమార్

పీఆర్‌టీయూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సంఘం పతాకావిష్కరణ చేపడుతున్న జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పీఆర్‌టీయూ తెలంగాణ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక అరుణోదయ పాఠశాలలో పతాకావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తౌటం శ్యాంసుందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విధుల నిర్వహణ, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలతో తమ సంఘం ముందుకు వెళుతోందని అన్నారు. జీఓ నెం.317 సమస్యలు, బదిలీలు, పదోన్నతులు, భాషా పండితుల సమస్యలు త్వరలోనే తీరనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల తిరుపతి, గౌరవాధ్యక్షులు పర్వతి రాజేశ్వర్, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు కటకం మధూకర్, రాష్ట్ర కార్యదర్శులు అనుమాండ్ల సుధాకర్, వనమాల రాజేష్, సంఘం నాయకులు చంద్రశేఖర్, స్వామి, దుర్గం మారుతి, గోపి, చిలుకూరి రవీందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రోధి నామ సంవత్సరం కలిసి రావాలి

- ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి
- ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- జిల్లాలో ఘనంగా ఉగాది వేడుకలు
- పల్లెల్లో ప్రారంభమైన పొలం పనులు



ఆసిఫాబాద్ ఉగాది పచ్చడి అందిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

క్రోధి నామ సంవత్సరం ప్రజలందరికీ కలిసిరావాలని, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆకాంక్షించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో తన నివాసంలో భర్త సోనేరావు, కుటుంబ సభ్యులు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు, పార్టీ కార్యకర్తలతో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు వారికి ఉగాది పెద్ద పండుగాని అన్నారు. సంవత్సరంలో రైతులకు కర్షకులకు కార్మికులకు అన్ని విధాలా కలిసి రావాలన్నారు. సమాజంలో అన్ని వర్గాలు అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఉగాది అంటే రైతన్న పొలం పనులు ప్రారంభించే సమయమని, ఈ సంవత్సరం రైతన్నకు అన్ని విధాలా కలిసి రావాలన్నారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, నిసార్, ప్రేమ్ కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో..

జిల్లా కేంద్రంలోని ఉత్తర నది తీరంలో గల శ్రీ వీరంజనేయ స్వామి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు, జిల్లా అధ్యక్షుడు వొజ్జల శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడిని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పిన్న వివేక్, రాకేష్, కరణ్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : పొలం పనులు ప్రారంభించిన రైతులు

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉగాధి పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేశ్, ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరగడ మారుతి పటేల్, డివిజన్ అధ్యక్షులు బట్టుపల్లి ప్రశాంత్, మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, మండల యువజన సంఘం అధ్యక్షుడు వైరగడే రమేష్, మాలికుల సంఘ జిల్లా అధ్యక్షులు నగోశే శంకర్, విశ్వనాథ్, అరె సంక్షేమ సంఘ నాయకులు కొలె భిక్కాజీ, గేడెకార్ సంతోష్, గుండి మాజీ ఎంపీటీసీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వసంత్ రావు, అసద్ భాయ్, మహేష్, కాపు సంఘ జిల్లా అధ్యక్షులు మిట్ట వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి సదశివ్, జిల్లా యూత్ అధ్యక్షులు గడ్డల సురేష్, ప్రచార కార్యదర్శి మణికొండ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వసంత్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ రుకుం ప్రహ్లాద్ పాల్గొన్నారు.

శివాలయంలో పంచాంగ శ్రవణం

సందీప్ నగర్‌లోని శివాలయంలో ఉగాధి పండుగను పురస్కరించుకొని పంచాంగ శ్రవణం చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పండితులు ఉగాధి విశిష్టతను వివరించారు. పల్లెల్లో ప్రారంభమైన పొలం పనులు ఉగాధి పండుగను పురస్కరించుకొని పల్లెల్లో పలు చోట్ల దుక్కి దున్నే పనులు రైతులు ప్రారంభించారు. మండలంలోని మోతుగూడ రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుక్కులు దున్నారు. మంచి పంట దిగుబడి రావాలని కోరుకున్నారు.

వాంకిడి : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఉగాధి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే మహిళలు ఇండ్లను శుభ్రం చేసి ఉగాధి పచ్చడి చేశారు. అనంతరం ఒకరికొకరు ఉగాధి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరు సుఖసంతోషాలతో ఉండాలని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జమల్‌పూరి సుధాకర్ ఉగాధి పచ్చడిని పంపిణీ చేశారు.



ఆసిఫాబాద్ : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న బీసీ సంఘం నాయకులు

కౌటాల : తెలుగు వారి నూతన సంవత్సర ఉగాధి వేడుకలను మంగళవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని సదాశివ్‌పేట్ శివాలయంలో ఆలయ పూజారులు అంబేద శంకరయ్య, అంబేద సంతోష్ ఆధ్వర్యంలో శివపార్వతుల ఉత్సవ మూర్తునలు ఊరేగింపు నిర్వహించినంతరం ఉగాధి పచ్చడి తయారు చేసి భక్తులందరికి పంపిణీ చేశారు. రామాలయంలో ఆలయ పూజారి కోలాల విఘ్నేష్ ఆచారి సీతారాముల విగ్రహాలకు అభిషేకం చేయించి పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. గ్రామాల్లో రైతులు ఉదయం స్నానాలు ఆచరించి, ఎద్దులను పూజించి వ్యవసాయ పనులను ప్రారంభించుకున్నారు.

బెజ్జూరు : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం మండల నాయకులు ఉగాధి పండుగను పురస్కరించుకొని ఉగాధి పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు కోంద్ర మనోహర్‌గౌడ్, కొండవీటి భాస్కర్ రాజు, ఉమ్మరి బాలకృష్ణ, నేరెళ్ల సంతోష్, బెనికి శ్యామ్‌సుందర్, తంగడిపల్లి నీలేష్, నెల్లి మహేష్, అన్నారం తిరుపతి, కిరణ్ పాల్గొన్నారు.

రెబ్బెన : మండలంలోని గోలేటిలో బెటర్ యూత్ బెటర్ సొసైటీ అండ్ సేవా సమితి ఆధ్వర్యంలో క్రోది నామ సంవత్సర సందర్భంగా మంగళవారం కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ స్వాములతో కలిసి ఉగాధి పచ్చడిని పంపిణీ చేశారు. అనంతరం గోలేటి బస్టాండులో ప్రతి ఒక్కరికి పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, సభ్యులు ఓరం కిరణ్, రాజశేఖర్, సతీష్, నవీన్, తోట దిలీప్, సతీష్, వెంకటేశ్ పాల్గొన్నారు.



బెజ్జూర్



కౌటాల



రెబ్బెన

మున్నూరు కాపు సంఘం జెండావిష్కరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం కార్యాలయంలో జెండావిష్కరణ చేపట్టారు. శ్రీ క్రోధినామ సంవత్సరం పురస్కరించుకొని ఉగాధి పచ్చడిని పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. సంఘ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలని కోరారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటు సంస్కృతులను చాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కలికోట రమణయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్మాజి సంతోష్, కోశాధికారి దెబ్బటి జలపతి, భవన ఇన్‌ఛార్జి యాస సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్ పిర్సింగుల జయచందర్, నాయకులు రామయ్య, అంగల తిరుపతి, కర్ణ చిరంజీవి, పిర్సింగుల కోటేష్ పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న కాపు సంఘం నాయకులు

ఎస్పీఎం ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్ఐ చౌరస్తాతో పాటు శివాజీ చౌరస్తాలో మంగళవారం సిర్పూరు పేపర్ మిల్లు మరియు స్పర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను మిల్లు సీజీఎం సురేందర్ బియాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిల్లు చీఫ్ మేనేజర్ రమేష్‌రావు, ప్రతినిధులు రీనా బివాల్, తుమ్మ రమేష్, జమ్షద్ అలీ, సతీష్‌సింగ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
బుధవారం | ఏప్రిల్ 10, 2024 | www.navatelangana.com

తాటిగూడలో రాంజీ గోండ్ వర్ధంతి



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని తాటిగూడ గ్రామంలో మర్సుకోల రాంజీగోండ్ 167వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన అధ్యక్షుడు మడావి వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, గ్రామ పటేల్ మడావి శేఖర్, అర్జు, రాజేశ్, ప్రమీళ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని మందపల్లి-రేండ్లగూడ గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామంలోని చెడిపోయిన చేతి పంపులకు మరమ్మతులు చేయిస్తున్నామని గ్రామ కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఆ గ్రామంలోని అన్ని వార్డులో ఉన్న బోర్లను పరిశీలించారు. అవసరమైన బోర్లకు మెకానిక్ సహాయంతో మరమత్తులు చేయించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని బోర్లకు మరమ్మతులు చేయిస్తున్నామని ఆయన వెల్లడించారు. గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. మంచినీటి బావులను పరిశీలించి, ఆ బావుల నుంచి నీటిని పైపుల ద్వారా సరఫరా చేస్తామన్నారు. గ్రామ ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

ప్రగతిని ప్రస్తావిస్తూ.. పురోగతి వివరిస్తూ..!

- ఉగాది సందర్భంగా సింగరేణి సీఎండీ లేఖ
- జైపూర్ ఎస్టీపీపీలో ఉగాది పచ్చడి పంపిణీ

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు సింగరేణి సీఎండీ బలరామ్ ఉగాధి శుభాకాంక్షలు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత వారిక్ష ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడాన్ని ప్రస్తావిస్తూ మంగళవారం ఆయన వ్యక్తిగత లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా జైపూర్ సింగరేణి ఎస్టీపీపీ పరిపాలన భవనంలో ప్లాంట్ ఈడీ బసివిరెడ్డి ఉద్యోగులకు ఉగాధి శుభాకాక్షంలు తెలుపుతూ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అదేవిధంగా సింగరేణి సంస్థ ప్రగతి, పురోగతిపై సీఎండీ ఇచ్చిన సందేశాన్ని చదివి విన్పించారు. సింగరేణి సీఎండీగా మూడు నెలల క్రితం పదవీ బాధ్యతలు చేపట్టి బలరామ్ ప్రస్తుత ప్రగతిని ప్రస్తావిస్తూ సింగరేణి పురోగతిపై లేఖ ద్వార వివరించారు. ప్రధానంగా సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తిని అధిగిమించడంతో పాటు 698.6 లక్షల టన్నుల బొగ్గు రవాణ, 420.32 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడాన్ని ప్రస్తావించారు. అదే విధంగా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో మార్చి 31 నాటికి సుమారుగా 8,308 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించి రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సమకూర్చడం జరిగిందని పేర్కొన్నారు. అద్భుతమైన ఈ ప్రగతిలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి, వారి కుటుంబ సభ్యులను అభినందిస్తున్నట్లు వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యతగా పరిగణించడం, కార్మికులకు కనీస అవసరాలు తీర్చడం, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత పాటిస్తూ దళారీలను కట్టడి చేయడం కోసం రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థల సహకారం తీసుకోవడాన్ని ప్రస్తావించారు.



ఎస్టీపీపీ పరిపాలన భవనంలో ఉద్యోగులకు పంపిణీ చేసే ఉగాది పచ్చడితో ప్లాంట్ ఈడీ బసివిరెడ్డి

అదేవిధంగా సింగరేణి భవిష్యత్తు దృష్టితో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించడం కోసం సంస్థ పరంగా తీసుకుంటున్న జాగ్రత్తలు లేఖ ద్వార వివరించారు. దీనికి తోడు రానున్న కాలంలో ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థలు ప్రయివేటు కంపెనీలతో తీవ్రమైన పోటీని ఎదుర్కొవల్సిన పరిస్థితులను గుర్తు చేశారు. ఇలాంటి వాటిని ఎదుర్కొవడం కోసం సింగరేణీయులు సన్నద్ధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా 134 సంవత్సరాల సింగరేణి సుధీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలకు రూపకల్పన చేస్తున్నామని ఈ క్రమంలో కొత్తగా గనుల ఏర్పాటు చర్యలను ప్రస్తావించారు. బొగ్గుతో పాటు థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ సంస్థ సమర్థవంగా పని చేస్తే సింగరేణికి మరో 100 సంవత్సరాలకుపైగా ఎటువంటి ఇబ్బంది ఉండబోదని ధీమా వ్యక్తం చేశారు.

జన్నారం : తెలుగు తొలి సంవత్సరం ఉగాధి పండుగను, జన్నారం మండలంలో, మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో రైతులు తెల్లవారుజాముననే, లేచి పవిత్ర స్థానాలు ఆచరించి, తమ చేనులలో ప్రత్యేక పూజలు చేశారు. మంచి పంటలు పండాలని సమద్ధిగా వర్షాలు కురవాలని, అతివృష్టి అనావృష్టి రాకూడదని, వారి పంట చేలలో భూమాతకు ప్రత్యేక పూజలు చేశారు. సమీపాన ఉన్న ఆలయాలకు వెళ్లి దైవదర్శనాలు చేసుకున్నారు. ఇళ్లలో పిండివంటలు చేసుకున్నారు. మండలంలోని రాంపూర్ తిమ్మాపూర్, తపాలాపూర్, జన్నారం, పొన్కల్, రేండ్లగూడ గ్రామాల్లో ఉన్న, శ్రీ వెంకటేశ్వర, శివాలయాలు, రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉగాధి పర్వదినం సందర్భంగా గ్రామ ఆలయాలు ఆధ్యాత్మిక శోభన సంతరించుకున్నాయి. రేండ్లగూడలోని శ్రీ రామాలయంలో, ఆంజనేయ స్వామి భక్తులు, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.

కాసిపేట-2 గనిపై ఉగాది వేడుకలు

కాసిపేట : మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇన్‌క్లైన్ గనిపై మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉగాధి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గనిలోని ఆలయాన్ని మామిడి తోరణలతో అలంకరించి అంగరంగ వైభవంగా పూజలు చేసి వేడుకలను చేపట్టారు. పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం పండితులు పంచాంగ శ్రవణం పటించారు. అధికారులు కార్మికులు శ్రద్ధగా విన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రూప్ ఏజెంట్ రాందాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ సంతోష్‌రావు, ఇంజనీర్ రఘు, సర్వేయర్ ప్రకాష్‌రావు, అండర్ మేనేజర్లు కృష్ణ, ప్రసాద్, శ్యాంసుందర్, ఐఎన్టీయూసీ నాయకులు కారుకూరి రాంచందర్, ఏఐటీయూసీ సెక్రెటరీ గోళ్ల శ్రీనివాస్, నాయకులు ప్రదీప్, చింతం రవికిరణ్, ఓర్మెన్లు సెగ్గం శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

కాసిపేట-2 గనిలో పచ్చడి పంపిణీ చేస్తున్న అధికారి







జన్నారం ఆలయంలో హనుమాన్ భక్తుల భజన కార్యక్రమాలు

శంకర్‌లొద్దికి పోటెత్తిన సేవాలాల్ భక్తులు

- గుహ వద్ద ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో వెలసిన శైవ క్షేత్రం శంకర్ లొద్దికి మంగళవారం సేవాలాల్ భక్తులు పోటెత్తారు. లాంబాడ(బంజారా) ప్రజల ఆధ్యాత్మిక గురువు తపస్వి శ్రీ ప్రేమ్‌సింగ్ మహరాజ్ తపస్సు చేసిన ప్రదేశం కావడంతో జిల్లాలోని సేవాలాల్ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుణ్యక్షేత్రంలోని గుహలో వెలసిన శివలింగాన్ని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కోరిన కోరికలు నెరవేర్చె భక్తుల కొంగు బంగారంగా వెలసిల్లుతున్న గుహలోని దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా బంజారాలు గుహ, జెండాల వద్ద కుల పెద్దలతో కలిసి సాంప్రదాయ పూజలు చేశారు. హోమం ఏర్పాటు చేసి భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత నెలలో స్వీకరించిన సేవాలాల్ దీక్ష విరమణకు మహారాష్ట్రలోని పొహారా దేవి వరకు పాదయాత్రగా శంకర్ లొద్ది నుండి ప్రారంభించడం విశేషం. అనేక మంది ఈ పుణ్యక్షేత్రం నుండి పాదయాత్రగా బయలు దేరి వెళ్లనున్నారు.

భక్తులకు, తాగు నీరు, అన్నదానం

వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చే సేవాలాల్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. అనార్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సేవాలాల్ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు రాథోడ్ శంకర్ నాయక్ అన్నదానం ఏర్పాటు చేశారు. అదే గ్రామానికి చెందిన బానోత్ వెంకటి నాయక్ ఆధ్వర్యంలో తాగు నీటి వసతి ఏర్పాటు చేశారు. వీరిద్దరూ గత కొన్ని ఏండ్లుగా భక్తులకు సదుపాయాలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని సేవాలాల్ భక్తులు, లాంబాడ ప్రజలు అభినందిస్తున్నారు.

ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలి : ఆధ్యాత్మిక గురువు తపస్వి ప్రేమ్‌సింగ్ మహరాజ్

ఉగాది సందర్భంగా శంకర్‌లొద్ది పుణ్యక్షేత్రానికి తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక గురువు తపస్వి శ్రీ ప్రేమ్‌సింగ్ మహరాజ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికత భావనతో ప్రజలు తమ జీవనాన్ని కొనసాగించినప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సేవాలాల్ భక్తులు 41 రోజులపాటు మద్యానికి, మాంసానికి దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలన్నారు. రానున్న రోజుల్లో భక్తి భావాన్ని కొనసాగించాలని తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడుతూ శంకర్‌లొద్ది పుణ్యక్షేత్రానికి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు.

పలువురిపై తేనె టీగల దాడి

గుహ వద్ద పూజలు చేయడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడం తో గుప పై భాగంలోని చెట్లపై ఉన్న వానరాలు చెట్ల కొమ్మలపై గెంతులేస్తుండగా తేనె తుట్టె కదిలింది. దీంతో తేనె టీగలు లేచి పలువురిని కుట్టడంతో 20 నిమిషాల పాటు భక్తులు ఆందోళన చెందారు. కాసేపట్లోనే తేనె టీగల బెడద తగ్గడంతో ఊపిరి పీల్చుకున్నారు. అప్పటికే సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బంది శిబిరంలో తేనె టీగల బారిన పడిన వారికి వైద్య సేవలు అందించారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు. పుణ్యక్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్సై బాలోసింగ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్ నాయక్, బంజారా యువజన రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ జాదవ్, అనార్‌పల్లి మాజీ సర్పంచ్ రాథోడ్ శేషారావు, రాథోడ్ రవి నాయక్, జాటోత్ రవి, సుభాష్ పాల్గొన్నారు.



దుర్గా మాతా మైసమ్మ వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-నస్పూర్

ఆర్కే-6 గని మైసమ్మ ఆలయంలో మంగళవారం గని మేనేజర్ ఈ.తిరుపతి దంపతులు, యూనియన్ ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొని శ్రీ దుర్గా మాత మైసమ్మ వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ మాట్లాడుతూ ఈ ఆర్కే-6 గని అమ్మవారు ఎంతో మహిమ గల దేవతగా పేరు పొందినారని ఈ నవరాత్రి ఉత్సవాలలో ఉద్యోగులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమములో ఆర్కే-5,6 గ్రూప్ ఏజెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎఐటీయూసీ నాయకులు జనరల్ సెక్రెటరి వి.సీత రామయ్య బ్రాంచి సెక్రెటర్ బాజీ సైదా, సేఫ్టి ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, డిప్యూటి మేనేజర్ మర్రి కోమురయ్య, సంక్షేమాధికారి కె.సునీల్ కుమార్, ఫిట్ ఇంజనీర్ శ్యామ్, ఇంజనీర్ ఆర్.మహేష్, ఎఐటీయూసీ నాయకులు, డిప్యూటి ప్రధాన కార్యదర్శులు ముష్కె, సమ్మయ్య, వీర భద్రయ్య, ఫిట్ సెక్రటరీ సంగం సదానందం పాల్గొన్నారు.

బాటసారుల కోసం వాటర్ కూలర్ ప్రారంభం

నవతెలంగాణ-మందమర్రి

పట్టణంలోని ఆంధ్ర బ్యాంక్ ఆవరణలో ఏర్పాటుచేసిన వాటర్ కూలర్‌ను మంగళవారం సీఐ శశిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎండ వేడిని తట్టుకునేందుకు బాటసారుల కోసం వాటర్ కూలర్ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలకు ఈ చల్లనీ నీరు తాగడం వల్ల కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. మార్కెట్ ఏరియాలోని స్వర్గీయ కడలి రామయ్య, తమ్మిశెట్టి సుభాష్, మాదిరెడ్డి మాధవరావు, తాడి కొండ డేవిడ్ రాజ్ ల జ్ఞాపకార్థం చల్లని నీరు అందించేందుకు ఈ వాటర్ కూలర్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు కడలి శ్రీనివాస్, తమ్మిశెట్టి విజయ్, తాడికొండ లూథర్, మాదిరెడ్డి సుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొతుకు సుదర్శన్, మంద తిరుమలరెడ్డి, పోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఫూలే సంస్కృతిని అందరూ ఆచరించాలి

నవతెలంగాణ-నస్పూర్

మహాత్మా జ్యోతిబాఫూలే అందించిన బహుజన సంస్కృతిని బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజన వర్గాల ప్రజలందరూ ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని బీసీ భవన్‌లో జరిగిన 'ఫూలే ఉగాది సంబరాలు'లో వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ప్రకృతిలో జరిగే మార్పులకు సూచనగా ఉగాధి పండుగను స్వీకరించి బహుజన సంస్కృతిలో పండుగ జరుపుకోవాలని వారు కోరారు. బహుజన వర్గాల శ్రమతోనే ప్రపంచం నడుస్తుందని, మనువాదులు ప్రవచించే మంత్రాలు, పంచాంగాలతో కాదన్న సత్యాన్ని నేటి ప్రజలు గుర్తించాలని వారు పిలుపునిచ్చారు. ఆధిపత్య వర్గాల సంస్కృతిని కూలదోసి ఫూలే అంబేడ్కర్లు చూపిన బాటలో శ్రామిక వర్గ సంస్కృతిని నిలబెట్టాలని వారు కోరారు. భవిష్యత్తులో జరగబోయేది ఎవరు చెప్పలేరని, పంచాంగం పేరుతో మూఢాచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. గ్రహాలు, నక్షత్ర ఫలాలు అనే తప్పుడు మాటలని నమ్మకుండా.. కష్టపడి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్న సత్యాన్ని అందరూ గుర్తించాలని తెలిపారు.



ఫూలేకు నివాళులర్పిస్తున్న బహుజన నాయలకులు

బహుజన వర్గాలే సమస్త సంపద సృష్టికర్తలని, వారు ఆత్మాభిమానాన్ని సంతరించుకుని మనువాదుల ముందు మోకరిల్లడం మానుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కార్యదర్శి దూర్కె మోహన్, బీసీ ఐక్యవేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, గాండ్ల తిలకేశ్వర సంఘం అధ్యక్షుడు బుద్ధి చంద్రమౌళి, బహుజన ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనక రాజు, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతె రామదాసు, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, సామాజిక ఉద్యమకారులు కామిల్ల జయరావు, శ్రీరామోజు కొండయ్య, కైలాసం, జెట్టి చరణ్ దాస్ పాల్గొన్నారు.

పార్టీ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాలలో సీపీఐ(ఎం) పేరుతో అక్రమ వసూళ్లకు తెర లేపిన పలువురిపై పార్టీ నాయకులు మంగళవారం మంచిర్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మాల గురిజాలకు చెందిన గుమసా బ్రహ్మానందం, మంచిర్యాలకు చెందిన గుమసా గోవర్ధన్‌లు ఒక ముఠాగా ఏర్పడి భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్కిస్టు(సీపీఐ(ఎం)) రాష్ట్ర కమిటీ పేరుతో రసీదు బుక్స్ వేసుకొని, మంచిర్యాల జిల్లాలో పార్టీకున్న గుర్తింపును ఉపయోగించుకొని ప్రజల వద్ద, ప్రముఖుల వద్ద పార్టీ పేరు చెప్పుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు, జిల్లా కమిటి దృష్టికి వచ్చిందన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ముఠాకు, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ విధంగా ఎవరైనా పార్టీ పేరు చెప్పుకొని వసూళ్ళకు పాల్పడితే సంబంధిత పోలీస్ అధికారులకు పిర్యాదు చెయ్యాలని, పార్టీ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు, ప్రముఖులకు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి సంకె రవి, జి.ప్రకాష్, దాసరి రాజేశ్వరి, అశోక్, దుంపల రంజిత్ కుమార్‌లు పాల్గొన్నారు.

అనాథ పిల్లలతో ఉగాది

ఉట్నూర్ : ఉగాధి పర్వదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని అనాథ పిల్లలకు ఉగాధి పచ్చడిని సామజిక కార్యకర్త యువ నాయకుడు మెస్రం కేశవ్‌రావ్ అందజేశారు. పండుగ రోజు అనాథ పిల్లలతో పండుగను జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఎప్పుడు కుటుంబ సభ్యులతో పండుగలను జరుపుకుంటామని అనాథ పిల్లలతో జరుపుకోవడం చాలా ఆనందాన్ని కల్గించిదని తెలిపారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- జడ్పీ సీఈఓ అనిల్
- జోడేఘాట్‌లో భీంకు నివాళి



నవతెలంగాణ-కెరమెరి

మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని జడ్పీ సీఈఓ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆదివాసుల ఆరాధ్యదైవం కుమురం భీం పురిటి గడ్డ జోడేఘాట్‌ను సందర్శించారు. భీం నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీం సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి, గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం తాగు నీటి సరఫరా, ఉపాధి హామీ పనుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో తాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీలో రోజు వారి లేబర్ సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో రోజు 200పైగా కూలీలకు పని కల్పించాలని ఆదేశించారు. మ్యూజియంలో కలియ తిరిగి గిరిజన సంప్రదాయ ఆచార వ్యవహారాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ సుధాకర్, గ్రామ పటేల్ పెందూర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.